ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

కేంద్ర గ్రంథాలయంలో ముగ్గుల పోటీలు

పోచమ్మమైదాన్, నవంబర్ 19: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వరంగల్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థినులకు ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీలను గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి సెక్రటరీ శశిజాదేవి మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలకు నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థినులు పాల్గొని రకరకాల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. న్యాయ నిర్ణేతలుగా శివ లీల, కరుణ, జ్యోతి, డాక్టర్ రయ్యాల శ్రీధ రాచార్యులు వ్యవహరించారు. అలాగే, విద్యార్థినీ విద్యార్థులకు మ్యూజికల్ చైర్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ ఎంఈవో గంప అశోక్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొనడం వల్ల పిల్లల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమేశ్, గ్రంథ పాలకులు చిన్నబాబు, పద్మారావు, అమీనా, సిబ్బంది రజిత, లలిత పాల్గొన్నారు. గ్రంథాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 11 గంటలకు ముఖ్య అతిథులతో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు.

'నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి'

నర్సంపేటరూరల్: మాట్లాడుతున్న మోడెం మల్లేశం

నర్సంపేటరూరల్, నవంబర్ 19: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం డిమాండ్ చేశారు. మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గోపీ కృష్ణ ఇండస్ట్రీస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కోరారు. సమావేశంలో ఏఐఎఫ్‌టీయూ(న్యూ) డివిజన్ అధ్యక్షుడు రొట్టె శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, నాయకులు దేవేందర్, యాకన్న, రవి, హనుమయ్య, శంకర్, శ్రీనివాస్, రాజు, సదానందం, అశోక్, రమేశ్, స్వరూప, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

26న నిరసనను జయప్రదం చేయాలి

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 19: కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలతో ప్రజలను దోచుకునే పద్ధతులకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేయడానికి ఐక్యంగా ముందుకెళ్లాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేశ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు భవన్‌లో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న దేశవ్యాప్తంగా చేపట్టిన కలెక్టరేట్ల ఎదుట నిరసనను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

శుభ్రమైన నీటిని సరఫరా చేయాలి

వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న జేడీఎం శ్రీనివాస్

కాశీబుగ్గ, నవంబర్ 19: మార్కెట్‌కు వచ్చే రైతులకు వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శుభ్రమైన తాగునీరు అందించాలని జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ ఆదేశించారు. మార్కెట్ ప్రధాన కార్యాలయంపై ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్లాంట్‌లో ఎలాంటి లీకేజీలు లేకుండా చూడాలనారు. అనంతరం ఆర్వో ప్లాంట్‌తోపాటు ఫిల్టర్లు, ఏసీలు, వాటర్ ట్యాంకును పరిశీలించి శుభ్రంగా ఉంచాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

CHANGE OF NAME
I, KANNEBOINA KAVITHA W/o KANNEBOINA KUMARASWAMY R/o H.No. 1-133, Chapala Banda, Mandapalle (Vill), Duggondi (Mdl), Warangal Dist TG, Have Changed my name from KANNEBOINA PADMA To KANNEBOINA KAVITHA and Solemnly Declare.

RENT

★3 floors building for rent, each floor has 3600sqft Ground floor for parking place available, opp:ASM DEGREE & PG WOMENS COLLEGE,Fort Road Warangal
M: 9849987808/8309884828.
NTW-17373

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఖానాపురం: అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, గిర్మాజీపేట: దళిత పోరాట హక్కుల నాయకులు, నల్లబెల్లి: రంగాయ చెరువు ప్రాజెక్ట్ నిర్మాణ వ్యతిరేక కమిటీ నాయకులు, గిర్మాజీపేట: హౌస్ అరెస్టయిన మసూద్

బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్ట్

- సీఎం పర్యటన సందర్భంగా నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అరెస్టులను ఖండించిన శ్రేణులు
- మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- మాజీ ప్రజాప్రతినిధుల డిమాండ్

సంగెం: అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

ఖానాపురం/సంగెం/గీసుగొండ, నవంబర్ 19: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం వరంగల్ పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులను జిల్లావ్యాప్తంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టులను పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇందులో భాగంగా ఖానాపురం ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం అర్ధరాత్రి బీఆర్ఎస్ శ్రేణులను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. మంగళవారం సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో బుధరావుపేట మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, భూక్యా వెంకన్న, బూస అశోక్ ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం అక్రమమన్నారు. వారికి పెండింగ్ బిల్లులు చెల్లించకుండా తాత్సారం చేయడం సమంజసం కాదన్నారు. ఆర్థిక ఇబ్బందులతో అనేక మంది మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారి చావుకు సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సంగెం మండలంలో సంగెం పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి యాదవ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గుండేటి బాబు, ఇజ్జగిరి అశోక్‌ను అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. గీసుగొండ మండలంలో బీఆర్ఎస్ నాయకుడు నమిండ్ల రాజుతోపాటు పలువురని పోలీసులు ముందుస్తుగా అరెస్ట్ చేశారు.

అక్రమ అరెస్టులు హేయం

గిర్మాజీపేట/నెక్కొండ/దుగ్గొండి: సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో అక్రమ అరెస్టులు హేయమని బీఆర్ఎస్ నాయకుడు మసూద్ అన్నారు. మట్టెవాడ పోలీసులు ఆయనను ముందస్తుగా మండిబజార్‌లోని తన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ వరంగల్ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. నెక్కొండలో అరెస్టయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మాజీ ప్రతినిధి మాదాసు రవి, మాజీ సర్పంచ్‌లు గాడుదుల కుమారస్వామి, విజయావెంకన్న తదితరులు ఉన్నారు. ఇది ప్రభుత్వ పిరికిపంద చర్య అని వారు విమర్శించారు. దుగ్గొండిలో మాజీ జడ్పీటీసీ ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, ఓడెటి తిరుపతిరెడ్డి, రేవూరి సురేందర్‌రెడ్డిని స్టేషన్‌కు తరలించారు.

నల్లబెల్లి: అక్రమ అరెస్టులను ఖండిస్తున్న గోవిందాపూర్ గ్రామ రైతులు

ఎమ్మెల్యే దొంతి ఏ పక్షంలో ఉన్నట్టో?

చెన్నారావుపేట: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వపక్షంలో ఉన్నారా లేదా విపక్షంలో ఉన్నారో చెప్పాలని చెన్నారావుపేట మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు కుండె మల్లయ్య ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ నాయకులను చెన్నారావుపేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అరెస్టయిన నాయకులు మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో ప్రతిపక్షాలకు బయపడి ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిని మరిచిన పాలకులను ఎల్లప్పుడూ ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందని విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. అరెస్టయిన వారిలో కే ప్రదీప్, మూడు రమేశ్, బోడ మురళీనాయక్ ఉన్నారు..

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

గిర్మాజీపేట: సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా దళిత పోరాట హక్కుల సమితి నాయకులను మిల్స్ కాలనీ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ అభయ హస్తం ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో దళిత పోరాట హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘి ఏలేందర్, ఖిలావరంగల్ మండల కార్యదర్శి రాచర్ల రాజేందర్ పాల్గొన్నారు.

రిజర్వాయర్‌ను అడ్డుకుంటాం

నల్లబెల్లి: అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని రంగాయ చెరువు ప్రాజెక్ట్ నిర్మాణ వ్యతిరేక కమిటీ నాయకులు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రంగాయ చెరువు రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులతోపాటు పెండింగ్ బిల్లుల మంజూరు కోసం ఉద్యమిస్తున్న మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకుడు గూబ రాజు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఏజెన్సీ ప్రాంతంలో దళిత, గిరిజన, బంజారా రైతులు పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తమకు పోడు పట్టాలు, కరెంటు, బోర్లకు అనుమతితోపాటు గోదావరి జలాలు తరలించడం వల్ల పంటలు పండించుకుంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి సర్కార్‌లో భాగమైన కొందరు ప్రజాప్రతినిధులు రంగాయ చెరువు రిజర్వాయర్ ప్రాజెక్ట్ పేరుతో కోట్ల రూపాయలు దండుకునేందుకు కుటిలయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అరెస్టులతో తమ పోరాటాలను ఆపలేరని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో రిజర్వాయర్ పోరాట కమిటీ నాయకులు సపావట్ దేవ్‌నాయక్, గాదం రాజ్‌కుమార్, పరికి రత్నం, ఎస్‌కే మసూద్‌తోపాటు మాజీ సర్పంచ్‌లు నానెబోయిన రాజారాం, లావుడ్యా తిరుపతి, నునావత్ వెంకన్న నాయక్ ఉన్నారు.

భగ్గుమన్న ఏజెన్సీ గ్రామాలు

రంగాయ చెరువు రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యతిరేక కమిటీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడంతో ఏజెన్సీ గ్రామాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. తమ ఓట్లతో గద్దెనెక్కిన నాయకులు, ప్రభుత్వం తమ గ్రామాలు, భూములను ముంపునకు గురి చేస్తామంటే ఊరుకునేది లేదని బాధిత గ్రామాల ప్రజలు నినదించారు. ఈ సందర్భంగా గోవిందాపూర్, మూడుచెక్కలపల్లె, ఎర్రచెరువు తండా, లైన్‌తండా, ఆసరవెల్లి, లక్ష్మీతండా, కొండాపూర్, గొల్లపల్లె తదితర ఏజెన్సీ గ్రామాల బాధిత రైతులు, ప్రజలు అక్రమ అరెస్టులను ఖండిస్తూ రోడ్లపైకి వచ్చి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నినదించారు.

నెక్కొండలో పోలీసుల అదుపులో ఉన్న మాజీ సర్పంచ్‌లు, దుగ్గొండి: పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్ నేతలు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయలు

చెన్నారావుపేట, నవంబర్ 19: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన చెన్నారావుపేటలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానిక చెందిన సూర సారయ్య రోజు వారీ కూలీ. పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో నర్సంపేట నుంచి నెక్కొండ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టింది. దీంతో అతడి కాలు విరిగినట్లు తెలిపారు.

'కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి'

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 19: ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి, గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం వరంగల్ తాత్కాలిక బస్టాండ్‌లో జిల్లా అధ్యక్షుడు సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పాల్గొని మాట్లాడుతూ కార్మిక సంఘాల భాగస్వామ్యంతో గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి రామస్వామి, గున్నాల ప్రభాకర్, ఉపేందర్, షాజియా, అప్పాజీ, వాణి, ఇస్మాయిల్, మేకల సరిత పాల్గొన్నారు.

నేడు కాళోజీ కళాక్షేత్రంలో కవి సమ్మేళనం

పోచమ్మమైదాన్, నవంబర్ 19: హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు కాళోజీ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. కళాక్షేత్రం ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమానికి అధిక సంఖ్యలో కవులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తిలక్‌రోడ్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి మృతి

దశరథం(ఫైల్)

పోచమ్మమైదాన్, నవంబర్ 19: వరంగల్ కాశీబుగ్గలోని తిలక్‌రోడ్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోతులాపురం దశరథం(75) మంగళవారం మృతి చెందాడు. దశాబ్దకాలం నుంచి తిలక్‌రోడ్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో ఆయన వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వాణిజ్య పన్నుల శాఖ సీటీవోగా పని చేసి ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం అభివృద్ధి కమిటీ బాధ్యతలు చేపట్టారు. దశరథం మృతికి కాలనీ కమిటీ సభ్యులు లక్కిరెడ్డి పూర్ణేందర్‌రెడ్డి, ఉప్పలయ్య, మిర్యాల రాజేందర్, రామా రవీందర్, రాజు, సుధాకర్ సంతాపం ప్రకటించారు.

మార్కెట్ సూపర్‌వైజర్‌గా గంగాధర్

కాశీబుగ్గ, నవంబర్ 19: వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్ సూపర్‌వైజర్‌గా గంటాల గంగాధర్‌ను నియమించారు. ఈ మేరకు మంగళవారం గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో మిర్చి యార్డులో విధులు నిర్వర్తించిన గంగాధర్ కూరగాయల మార్కెట్‌కు బదిలీ అయ్యారు. అలాగే, అదనంగా మార్కెట్ పరిధిలోని 25 కోల్డ్ స్టోరేజీల పర్యవేక్షణ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

బీసీ సంఘం అధికార ప్రతినిధిగా గండి లింగయ్యగౌడ్

నర్సంపేట, నవంబర్ 19: జాతీయ బీసీ సంఘం నర్సంపేట డివిజన్ అధికార ప్రతినిధిగా గండి లింగయ్యగౌడ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం పాటుపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నీలారపు నరేందర్, గండు రవి, సోల్తి రవి, సాంబరాతి మల్లేశం పాల్గొన్నారు.

లింగయ్యగౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

పత్తి రైతులతో 'తుమ్మల' వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రితో మాట్లాడుతున్న రైతులు

కాశీబుగ్గ, నవంబర్ 19: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఆదిత్యసాయి కాటన్ స్పిన్నింగ్ మిల్లులో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పత్తి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ పత్తి కొనుగోళ్ల విషయమై పలువురు రైతులతో పాటు జేడీఎం ఉప్పుల శ్రీనివాస్, డీడీఎం ఒడితల పద్మవతి, డీఎంవో కలకోట్ల సురేఖ, మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మల, జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ, కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చింతలపల్లి వీరారావుతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పత్తిలో తేమ శాతం, దిగుమతి, తూకం విషయంలో ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలిపారు. ఇదే విధానాన్ని ఇక ముందు కూడా కొనసాగించాలని మంత్రి మార్కెట్, సీసీఐ అధికారులు, కాటన్ అసోసియేషన్ అధ్యక్షులను ఆదేశించారు. సీసీఐ కొనుగోలు చేసిన పత్తి నాణ్యత, తేమను జేడీఎం శ్రీనివాస్, డీడీఎం ఒడితల పద్మవతి, సీసీఐ అధికారులు, కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి పరిశీలించారు.

రెండు ఇంజినీరింగ్ కళాశాలల మధ్య ఒప్పందం

గిర్మాజీపేట: ఒప్పందపత్రం అందుకుంటున్న ఎస్ఆర్ యూనివర్సిటీ, వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలల ప్రతినిధులు

గిర్మాజీపేట, నవంబర్ 19: విద్యా, పరిశోధన, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించేందుకు వరంగల్ ఎస్ఆర్ యూనివర్సిటీ, వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలల మధ్య సహకార భాగస్వామ్యాన్ని నెలకొల్పేందుకు మంగళవారం ఒప్పందం(ఎంవోయూ) కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం.. బోధన, పరిశోధన, వృత్తిపరమైన అభివృద్ధి కోసం సంస్థల మధ్య అధ్యాపకులు, సిబ్బంది మార్పిడిని ప్రోత్సహించడం, సహకార పరిశోధన, ప్రాజెక్టులను ప్రోత్సహించడం, పరిశోధన ఫలితాలను పంచుకోవడంతోపాటు విద్యా ప్రమాణాలను మెరుగుపర్చుకోవడం సాధ్యపడనుంది. ఈ మేరకు మంగళవారం ఒప్పంద పత్రాలపై రెండు కళాశాలల ప్రతినిధులు సంతకాలు చేసి ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ దీపక్‌గార్గ్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రకాశ్, సయ్యద్ ముస్తాక్ అహ్మద్, బాలాజీ మారమ్, డాక్టర్ సందీప్ భట్టాచార్య, బి.గిరిరాజన్, రేఖ, ఆర్.నవీన్, దినేశ్, మనోహర్, పూర్ణ చందర్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి కొండా సురేఖ

శీబుగ్గ/ఖానాపురం/నెక్కొండ/గిర్మాజీపేట/వరంగల్‌చౌరస్తా/నల్లబెల్లి, నవంబర్ 19: జిల్లావ్యాప్తంగా మంగళవారం దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 107వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాశీబుగ్గలోని ఇందిరాగాంధీ విగ్రహానికి మంత్రి కొండా సురేఖ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి టి.రవీందర్‌రావు, మండలకేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు ఆధ్వర్యం ఇందిరాగాంధీకి నివాళులర్పించారు. నెక్కొండలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకుడు బస్వరాజు శ్రీమాన్ ఆధ్వర్యంలో మండిబజార్ దర్గా వద్ద కేక్ కట్ చేశారు. వరంగల్ 27వ డివిజన్ పరిధిలోని గిర్మాజీపేటలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నల్లబెల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి నాయకులతో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నేడు ఆయుర్వేద హాస్పిటల్‌లో వైద్య శిబిరం

వరంగల్ చౌరస్తా, నవంబర్ 19: వరంగల్ బస్టాండ్ ప్రాంతంలో ఉన్న అనంతలక్ష్మి ఆయుర్వేద హాస్పిటల్‌లో బుధవారం ప్రత్యేక పైల్స్, ఫిస్టులా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి తెలిపారు. బుధవారం ప్రపంచ పైల్స్ డే సందర్భంగా ఝుండూ కంపెనీ సహకారంలో శల్యతంత్ర విభాగం ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొనారు. పైల్స్, ఫిస్టులాతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.


నరేందర్-వాణి దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

స్వర్ణగిరిని దర్శించుకున్న నన్నపునేని

గిర్మాజీపేట, నవంబర్ 19: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్-వాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం కుటుంబ సమేతంగా స్వర్ణగిరి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నరేందర్ దంపతులు, వారి కుమారులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డీటీకి వినతిపత్రం ఇస్తున్న నర్సానగర్ వాసులు

'మట్టి తవ్వకాలకు అనుమతులివ్వొద్దు'

సంగెం, నవంబర్ 19: పర్యావరణం, జీవవైవిధ్యానికి కోలుకోలేని దెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దని నర్సానగర్ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సానగర్ గ్రామం ఎల్గూర్‌గుట్టకు ఆనుకుని ఉంటుందని, ఇక్కడి నుంచి అక్రమంగా మైనింగ్ తవ్వకాలు చేపడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు